


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం, మార్చి 5, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం.. 400 ఎకరాల వేలంపాట



## 'గాంధీ'లో డ్యూటీకి డాక్టర్ల డుమ్మా.. మంత్రి రాజనర్సింహ సీరియస్

# కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీతో మరోసారి రేవంత్ భేటీ

### ధాన్యం బకాయిలు 1, 468.94 కోట్లను విడుదల చేయాలని కేంద్రమంత్రికి వినతిపత్రం


ఢిల్లీ : కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి సమావేశమయ్యారు. 2024 25 సంవత్సరానికి సంబంధించి సేకరించిన ధాన్యం బకాయిలు రూ. 1, 468.94 కోట్లను విడుదల చేయాలని కేంద్రమంత్రికి వినతిపత్రం సమర్పించారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ. 343. 27 కోట్లను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఇక సీఎంఆర్ డెలివరీ గడువును పొడిగించాలని కేంద్రమంత్రిని రేవంత్ కోరారు. సీఎం రేవంత్ వెంట మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారు. ప్రస్తుతం సీఎం రేవంత్, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. కేంద్ర మంత్రులను కలుస్తూ తెలంగాణకు సంబంధించిన సమస్యలను విన్నవిస్తున్నారు. తమ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని కేంద్ర మంత్రులకు విన్నవిస్తున్నారు.

**నిన్న సీఆర్ పాటిల్‌తో భేటీ..**

కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న(సోమవారం) భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించి పలు ప్రాజెక్టులపై కేంద్ర మంత్రితో సీఎం రేవంత్ చర్చించారు. సీఎం వెంట తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ

(మిగతా 2వ పేజీలో)





## కీలక దశకు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్



## 'ఆదిలాబాద్ ఆయువుపట్టును అమ్మేసే కుట్ర'

హైదరాబాద్: ఆదిలాబాద్ కు ఆయువుపట్టు సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) అని, దానిని తుక్కుగా అమ్మే కుట్ర బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం మోసం చేస్తోందని, ఆదిలాబాద్ సీసీఐ ఫ్యాక్టరీని తుక్కు ఫ్యాక్టరీగా చూస్తున్నారని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ తలుచుకుంటే ఆదిలాబాద్ సీసీఐ ఫ్యాక్టరీ తెరుచుకోదా? అని ప్రశ్నించారు కేటీఆర్. సిర్పూర్ పేపర్ మిల్లును కేసీఆర్ తెరిపించి నడిపిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రయోజనాలంటే బీజేపీకి పట్టింపులేదన్నారు కేటీఆర్ సీసీఐని పునఃప్రారంభిస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చి, ఓట్లు దండుకున్న బీజేపీ, ఇప్పుడు ఆ సంస్థను స్క్రాప్ కింద అమ్మాలనుకోవడం ప్రజలను వంచించడమేనన్నారు. బీజేపీ అంటే నమ్మకం కాదు.. అమ్మకం అంటూ ఎద్దేవా చేశారు కేటీఆర్. కేంద్ర మంత్రులు అమిత్ షాతో సహా ప్రతీ ఒక్కరూ ఎన్నికల్లో లబ్ధికోసం సీసీఐ తెరుస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు అప్పనంగా అమ్మడానికి సిద్ధమయ్యారని కేటీఆర్ మండిపడ్డారు. ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, అప్పటివరకూ కార్మికులతో కలిసి ఉద్యమిస్తామని కేటీఆర్ హెచ్చరించారు. సంస్థ పరిరక్షణ కోసం ఎంతవరకూ అయినా పోరాడతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## తెలంగాణలో ఉండేవాళ్లకు కూడా విజ్ఞప్తి చేస్తున్నా: సీఎం చంద్రబాబు

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు

టీడీపీ ప్రధాన కార్యాలయంలో విజయోత్సవ సభ

గోదావరి నీళ్ల అంశం ప్రస్తావించిన సీఎం చంద్రబాబు



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు అనంతరం ఈ సాయంత్రం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో సీఎం చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టు గురించి ప్రస్తావించారు. నిన్నా మొన్నా ఇంకో విషయం గురించి మాట్లాడుతున్నారు. తెలుగు జాతి అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా... తెలంగాణలో వాళ్లకు కూడా విజ్ఞప్తి చేస్తున్నా. నేను గోదావరి నీళ్లు బనకచర్లకు తీసుకుపోతానని చెప్పాను. పోలవరం నుంచి బనకచర్లకు నీళ్లు తీసుకుపోవాలన్నది నా ఆలోచన. ఇవన్నీ సముద్రంలోకి వృథాగా పోయే నీళ్లు. సముద్రంలోకి పోయే నీళ్లను నేను సద్వినియోగం చేస్తానంటే... ఒక పార్టీ దీన్ని రాజకీయం చేస్తోంది... వాళ్లు రాజకీయం చేస్తున్నారు కాబట్టి,

(మిగతా 2వ పేజీలో)



## అంబానీ వంతారా పులి పిల్లలతో నరేంద్ర మోదీ

గుజరాత్‌లోని వన్యప్రాణుల రక్షణ, పునరావాసం %ఌ% సంరక్షణ కేంద్రంమైన 'వంతారా'ను ప్రధానమంత్రి 'నరేంద్ర మోదీ' ప్రారంభించారు. అక్కడ పరిసరాలను సందర్శించారు. అక్కడ పునరావాసం పొందుతున్న వివిధ జాతుల జంతువులతో ఆయన సన్నిహితంగా మెలిగారు. వంతారాలోని వన్యప్రాణుల ఆసుపత్రిని ప్రధానమంత్రి సందర్శించారు. అక్కడ జంతువుల కోసం ఏర్పాటు చేసిన MRI, CT స్కాన్‌లు, ICUలు మొదలైన వాటితో కూడిన పశువైద్య సౌకర్యాలను వీక్షించారు. అంతే కాకుండా వైల్డ్‌లైఫ్ అనస్థీషియా, కార్డియాలజీ, నెఫ్రాలజీ, ఎండోస్కోపీ, డెంటిస్ట్రీ, ఇంటర్నల్ మెడిసిన్ మొదలైన అనేక విభాగాలను కూడా పరిశీలించారు. ఆసియాటిక్ సింహానికి MRI చేయడం, హైవేలో కారు ఢీకొట్టిన తర్వాత గాయపడిన చిరుతకు ఆపరేషన్ చేయడం వంటి దృశ్యాలను మోదీ చూసారు. ఆసియాటిక్ సింహం పిల్లలు, తెల్ల సింహం పిల్ల, అరుదైన మరియు అంతరించిపోతున్న జాతి

(మిగతా 2వ పేజీలో)

# ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు.. తెలంగాణ ప్రభుత్వానికి,ఈసీకి.. సుప్రీం నోటీసులు

ఢిల్లీ: నేడు సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ జరిగింది. బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణలో భాగంగా బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ, ఎన్నికల సంఘం, ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. ఫిరాయింపుల అంశంపై మార్చి 22 లోగా నోటీసులకు సమాధానం ఇవ్వాలని సుప్రీం ఆదేశించింది. తదుపరి విచారణను మార్చి 25 కి వాయిదా వేసింది. మంగళవారం మధ్యాహ్నం జరిగిన విచారణలో సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకునేందుకు రీజనబుల్ టైమ్ అంటే ఎంతో చెప్పాలని ప్రశ్నించింది. రీజనబుల్ టైమ్ అంటే గడువు ముగిసే వరకా ?. ప్రజాస్వామ్య విధానాలు ఏం కావాలి. ఎంత సమయం కావాలో చెప్పండి. ఆపరేషన్ సక్సెస్ , పేషంట్ డెడ్ అనే తీరు సరికాదు'అని బీఆర్ గవాయి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది అర్యమ సుందరం తన వాదనలు వినిపించారు. అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోకుండా ఆలస్యం చేసే ఎత్తుగడలు అనుసరిస్తున్నారు. స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడమంటే రాజ్యంగమిచ్చిన విధులను నిర్వహించడంలో విఫలమైనట్లేనని అన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు విచారణను వాయిదా వేసింది.




**గత విచారణలో**

గత విచారణ సందర్బంగా అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకునేందుకు రీజనబుల్ టైమ్ అంటే ఎంతో చెప్పాలని సుప్రీంకోర్టు కోరింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు గత తీర్పుల ప్రకారం రీజనబుల్ టైమ్ అంటే మూడు నెలలు మాత్రమేనని బీఆర్ఎస్ వాదనలు వినిపించింది. ఈ నేపథ్యంలో రీజనబుల్ టైం ఎంతో చెప్పాలంటూ కోర్టు తెలంగాణ స్పీకర్‌ను ప్రశ్నించింది. ఇక, తెలంగాణలో పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలు తీసుకునేలా స్పీకర్‌ను ఆదేశించాలని బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఫిరాయించిన ఎమ్మెల్యేలకు ఇటీవలే స్పీకర్ నోటీసులు ఇచ్చారు. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం బాలరాజు సహా పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. మరోవైపు.. గత వాదనల్లో.. తెలంగాణ స్పీకర్ తీరుపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తగిన సమయం.. సరైన సమయం.. అంటూ స్పీకర్ చెబుతూ కాలయాపన చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. మహారాష్ట్ర తరహాలో ఎమ్మెల్యేల పదవీకాలం ముగిసేదాకా ఆగుతారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పిటిషన్లపై పూర్తి వాదనలు విన్నాకే 'ఆ సరైన సమయం'పై తామే ఓ నిర్ణయం తీసుకుంటామని, అవసరమైతే స్పీకర్‌కు సూచనలు చేయడానికి ఉన్న అవకాశాలను కూడా పరిశీలిస్తామని తెలిపింది. ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం నుంచి ఎలాంటి నిర్ణయం వెలువడనుందా అనే ఆసక్తి నెలకొంది. ఇంతకు ముందు ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూర్వక సమాధానం చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు.



## 'గాంధీ'లో డ్యూటీకి డాక్టర్ల డుమ్మా.. మంత్రి రాజనర్సింహ సీరియస్

హైదరాబాద్: గాంధీ ఆసుపత్రిలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆకస్మికంగా పర్యటించారు. నేరుగా ఔట్ పేషెంట్ వార్డుకు వెళ్లి, ఓపీలో ఉన్న పేషెంట్లతో మంత్రి మాట్లాడారు. డాక్టర్ల హాజరుపై షీట్ తెప్పించుకుని పరిశీలించిన మంత్రి.. ముందస్తు సమాచారం లేకుండా డ్యూటీకి గైర్హాజరైన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఓపీలో ఉండాల్సిన ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు అందుబాటులో లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి.. షోకాజ్ నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని సూపరింటెండెంట్, డీఎంఈని ఆదేశించారు. ఓపీ, ఐపీ, ఎంసీహెచ్, ఐవీఎఫ్, ఓపీ డయాగ్నస్టిక్ సర్వీసెస్, స్కానింగ్ వార్డులను మంత్రి పరిశీలించారు. ఐవీఎఫ్ సేవల్లో జాప్యంపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి.. సంబంధిత డాక్టర్లకు షోకాజ్ ఇవ్వాలని డీఎంఈని మంత్రి ఆదేశించారు. %గైర్హాజరైన వైద్యులపై చర్యలు తీసుకుంటామని.. మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. డ్యూటీ సమయంలో డుమ్మా కొడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పేదలకు మెరుగైన సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు.

# తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం.. 400 ఎకరాల వేలంపాట

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గచ్చిబౌలిలో 400 ఎకరాల వేలంపాటకు నోటిఫికేషన్ విడుదల చేసింది. కన్సల్టెంట్ నియామకానికి టెండర్లు పిలిచింది. ఈ నెల 15 వరకు బిడ్ దాఖలుకు గడువు ఇచ్చింది. కాగా, భూముల అమ్మకానికి రేవంత్ సర్కార్ కుట్రలు చేస్తోందంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే, హరీష్‌రావు ఆరోపించారు. రూ. 30 వేల కోట్ల విలువైన భూములు అమ్మేందుకు యత్నిస్తున్నారు. నాడు భూములు అమ్మొద్దని రేవంత్ సుద్దులు చెప్పారు. పీసీసీ చీఫ్‌గా ఒక మాట.. సీఎం రాగానే మరో మాట అంటూ హరీష్‌రావు దుయ్యబట్టారు. ప్రభుత్వ భూములంటే పెద్దలిచ్చిన ఆస్తి అని, తెలంగాణ జాతి సంపద అని, ఆ భూములను అమ్మితే భవిష్యత్తులో స్మశానాలు నిర్మించాలంటే కూడా భూమి లేకుండా పోతుందంటూ పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ మొసలి కన్నీరు కార్చారని హరీష్‌రావు గుర్తుచేశారు. ప్రభుత్వ భూములను అమ్మబోంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించి మూడు నెలలైనా గడవక ముందే విలువైన ఆస్తులను కొల్లగొట్టేందుకు కుట్ర పన్నారంటూ కాంగ్రెస్ సర్కార్‌ని హరీష్‌రావు నిలదీశారు.




# బెంగుళూరు ఎయిర్‌పోర్ట్‌లో కన్నడ నటి అరెస్ట్



బెంగుళూరు: బెంగుళూరు ఎయిర్‌పోర్టులో భారీగా బంగారాన్ని పట్టుకున్నారు. కన్నడ హీరోయిన్ రాన్యారావును గోల్డ్ స్మగ్లింగ్ కేసులో పోలీసులు అరెస్ట్ చేశారు. దుబాయ్ నుంచి బెంగుళూర్‌కు 14 కేజీల బంగారాన్ని స్మగ్లింగ్ చేస్తుండగా డీఆర్ఐ అధికారులకు పట్టుబడ్డారు. రాన్యారావును అధికారులు ప్రశ్నిస్తున్నారు. కాగా, అధికారులకు తాను డీజీపీ కూతురినంటూ రన్యారావు చెప్పినట్లు సమాచారం. తరచుగా దుబాయ్ వెళ్లే రన్యారావు.. ఈసారి కూడా వెళ్లి మార్చి 3వ తేదీ రాత్రి తిరిగి దుబాయ్ నుంచి వచ్చింది. బెంగుళూరు ఎయిర్ పోర్ట్‌లో అనుమానంతో ఆమెను అధికారులు చెక్ చేయగా, స్మగ్లింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఆమె దుస్తులలో 14.8 కిలోల బంగారం బయటపడింది. స్వాధీనం చేసుకున్న బంగారం విలువ దాదాపు రూ.12 కోట్లు ఉంటుందని అంచనా. కాగా, కన్నడలో సుదీప్‌తో మాణిక్య సినిమాలో రాన్యా నటించింది.

## తెలంగాణ బీజేపీకి కొత్త అధ్యక్షుడు.. ఎంపీ లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్: పదకొండు రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించామని.. త్వరలోనే అన్ని రాష్ట్రాలకు ప్రకటిస్తామని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. మరో వారం, పది రోజుల్లో మన రాష్ట్ర అధ్యక్షుడి నియామకం పూర్తవుతుందన్నారు. దక్షిణాది వ్యక్తికి జాతీయ అధ్యక్ష పదవి అని ఎక్కడా చర్చ లేదని ఆయన పేర్కొన్నారు. "డీపీఆర్ సర్వే సక్రమంగా చేయకపోతే ట్రిపుల్ ఆర్ వెనక్కి వెళ్తుంది. బీఆర్ఎస్ చేసిన తప్పునే కాంగ్రెస్ చేస్తే ఎట్లా?. బీసీల్లో పది శాతం ముస్లింలను కలపకపోతే ఆమోదిస్తాం. కుల గణన తప్పుల తడకగా ఉంది. సీఎం రేవంత్ రెడ్డికి అవగాహన లేదు. జన గణన చేసిన తర్వాత నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ ఖరారు చేస్తారు. దక్షిణాదిలో ఒక్క పార్లమెంటు సీటు తగ్గదని ప్రధాని చెప్పారు. 2011తో పోలిస్తే రెండు తెలుగు రాష్ట్రాల్లో జనాభా తగ్గింది. జనాభా తగ్గినప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో పార్లమెంటు సీట్లు తగ్గవు. ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టంలో 153 అసెంబ్లీ సీట్లు తెలంగాణాలో పెంచుకోవచ్చని పొందుపరిచారు" అని లక్ష్మణ్ చెప్పారు.

## సీనియర్ పాత్రికేయులు కూరెల్లి సంతోష్ కుమార్ గౌడ్ మృతి



కాప్రా,వార్త మిర్రర్,మార్చి 4:సీనియర్ పాత్రికేయులు కూరెల్లి సంతోష్ కుమార్ గౌడ్ మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు.గత రెండు దశాబ్దాలుగా ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో విశేష సేవలందించి ప్రత్యేక గుర్తింపును పొందారు. ప్రింటింగ్ ప్రెస్ నిర్వహిస్తూ మీడియా రంగంలోకి అడుగుపెట్టి తనదైన శైలిలో కథనాలు,ఇంటర్వ్యూలు ప్రత్యేకతను చాటుకున్నారు. మీడియా రంగ విలువలను కాపాడుతూ మంచికి మారుపేరుగా,సౌమ్యుడిగా నిలిచారు.మల్కాజ్గిరి సర్కిల్ మౌలాలి డివిజన్ పరిధిలోని గాంధీ నగర్ లో నివాసముంటున్న కూరెల్లి సంతోష్ కుమార్ గౌడ్ అంతిమయాత్ర రాత్రి 7 గంటల సమయంలో ప్రారంబమైంది. వేలాదిగా తరలివచ్చిన అభిమానులు బరువెక్కిన గుండెలతో కన్నీటి పర్యంతమై కడసారి వీడ్కోలు పలికారు. అమర్ రహే అమర్ రహే కూరెల్లి సంతోష్ కుమార్ గౌడ్ అమర్ రహే,జోహార్ జోహార్ కూరెల్లి సంతోష్ కుమార్ గౌడ్ జోహార్ అంటూ నినాదాలు చేశారు.గాంధీనగర్ మీదుగా రాధికా చౌరస్తా, కమలానగర్, టీఎస్ఐఐసి కాలనీ,ఈసీఐఎల్ చౌరస్తా,మౌలాలి,జెడ్ టి ఎస్ మీదుగా అంతిమయాత్ర కొనసాగింది. లాలాపేటలోని స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు, రాజకీయ నాయకులు, అభిమానులు, పాత్రికేయ మిత్రులు కూరెల్లి సంతోష్ కుమార్ గౌడ్ కు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు వారి వారి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## కీలక దశకు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్

నాగర్ కర్నూల్/మహబూబ్‌నగర్: ఎస్ఎల్‌బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌లో మరో ముందడుగు పడింది. సహాయకచర్యలకు ఆటంకంగా ఉన్న బురద, శిథిలాలు తొలగించేందుకు కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరించారు. దీంతో సహాయక చర్యలు వేగవంతం కానున్నాయి. టన్నెల్‌లో 11 రోజుల క్రితం గల్లంతైన 8 మంది కార్మికుల జాడ కనుగొనేందుకు సహాయక చర్యలు ఎలాంటి ఆటంకం లేకుండా సాగనున్నాయి. త్వరలో తప్పిపోయిన వారి ఆచూకీ దొరుకుందని అందరూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో గత నెల 22న జరిగిన ప్రమాదంలో తప్పిపోయిన వారి ఆచూకీ కోసం 11 రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఇండియన్ ఆర్మీ, నేవీ, సింగరేణి, దక్షిణ మధ్య రైల్వే, ర్యాట్‌హోల్ మైనర్స్, ఎన్జీఆర్ఐ ఇలా 12 విభాగాలకు చెందిన దాదాపు 650 సభ్యులతో నిర్విరామంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటికీ ఆచూకీ లభించకపోవటంతో బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.

## తెలంగాణలో ఉండేవాళ్లకు కూడా విజ్ఞప్తి చేస్తున్నా: సీఎం చంద్రబాబు

తాము కూడా చేయకపోతే వెనుకబడిపోతామని మరో పార్టీ కూడా రాజకీయం చేస్తోంది. ఇది మంచిది కాదు. నేను ఎప్పుడూ ఒకటే చెబుతాను... తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల కోసం పెట్టిన పార్టీ. ఒక యుగపురుషుడు ఎన్టీఆర్ పెట్టిన పార్టీ ఇది. ఆరోజు, ఈరోజు తెలుగు జాతి కోసం పనిచేస్తున్నాం. విభజన రోజు కూడా ఇదే మాట చెప్పాను... రెండు ప్రాంతాలు రెండు కళ్లు అని చెప్పాను... ఇద్దరికీ సమన్యాయం చేయాలని చెప్పాను. సముద్రంలోకి పోయే నీళ్లను మళ్లించుకుంటామంటే... మీకు ఆ హక్కు ఎక్కడుంది అంటున్నారు. ఉదాహరణకు కాళేశ్వరం ప్రాజెక్టు ఉంది.... నేను ఎప్పుడూ వ్యతిరేకించలేదే! ఆ ప్రాజెక్టును నేను స్వాగతించాను. గోదావరిపై మీరు ప్రాజెక్టులు కట్టుకోండి... నీళ్లు తీసుకోండి... గోదావరి ఒక్కటే తెలుగు జాతికి శ్రీరామ రక్ష. 1000 టీఎంసీల నీళ్లు సముద్రంలోకి పోతుంటే సద్వినియోగం చేసుకుంటే తప్పెలా అవుతుంది? నా కోరిక ఇదొక్కటే కాదు... గంగా-కావేరి నదులు అనుసంధానం చేయాలి. మోదీ కంటే ముందు అప్పటి ప్రధాని వాజ్ పేయి టాస్క్ ఫోర్స్ కూడా వేశారు. రాజకీయ నాయకులకు పాజిటివ్ థింకింగ్ ఉండాలి... ఇవాళ మోదీ ఉన్నారు... సరైన సమయంలో దేశానికి సరైన నాయకుడిగా వచ్చారు. ఆయన దేశాన్ని నడిపిస్తే, తెలుగు జాతిని అగ్రస్థానం దిశగా నేను నడిపిస్తా" అని చంద్రబాబు వివరించారు.

## అంబానీ వంతారా పులి పిల్లలతో నరేంద్ర మోదీ

చిరుతపులి పిల్ల, కారకల్ పిల్ల వంటి వివిధ జాతులతో సరదాగా గడిపడమే కాకుండా.. వాటికి పాలు పట్టించడం వంటివియు కూడా మోదీ చేశారు.

**వంతారా వణ్యప్రాణి సంరక్షణ కేంద్రంలో ప్రధాని మోదీ పర్యటన**

వంతారా కేంద్రంలో.. రక్షించబడిన జంతువులను వాటి సహజ ఆవాసాలను దగ్గరగా ప్రతిబింబించే ప్రదేశాలలో ఉంచారు. ఇక్కడ ఆసియాటిక్ సింహం, చిరుత, ఒక కొమ్ము గల ఖడ్గమృగం, జిరాఫీ, చింపాంజీ, ఒరంగుటాన్, హిప్పోపొటామస్, మొసళ్ళు, ఏనుగులు, పెద్ద పాములు మొదలైన జంతువులను మోదీ చూసారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆసుపత్రి అయిన ఏనుగుల ఆసుపత్రిని కూడా ఆయన సందర్శించారు. జంతువులను వీక్షించడమే కాకుండా.. వాటికి సేవ చేస్తున్న వైద్యులు, సహాయక సిబ్బంది, కార్మికులతో ప్రధానమంత్రి సంభాషించారు. వంతారాలో 2,000 కంటే ఎక్కువ జాతులు.. రక్షించబడిన, అంతరించిపోతున్న 1.5 లక్షలకు పైగా జంతువులు ఉన్నాయి.

## తెలంగాణ: కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్



కరీంనగర్: తెలంగాణలో కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. పట్టభద్రుల ఎన్నికల కౌంటింగ్‌లో ఇప్పటివరకు 2లక్షల 10వేల ఓట్లను విభజించారు. వీటిలో సుమారు 21వేల ఓట్లు చెల్లుబాటు కాలేదని అధికారులు తెలిపారు. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల కౌంటింగ్ తుది దశకు చేరుకుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో సుమారు ఒక లక్ష 89 వేల ఓట్లు చెల్లుబాటు అయ్యాయి. ఇంకా 40వేల ఓట్లు విభజన చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఉదయం 10 గంటల నుండి మొదటి ప్రాధాన్యత ఓట్లను కౌంటింగ్ చేసే అవకాశం ఉంది.





## మహిళా దినోత్సవానికి

## మంత్రి సీతక్కను, మంత్రి కొండ సురేఖను ఆహ్వానించిన

### తెలంగాణ రాష్ట్ర సగర మహిళా సంఘం నాయకురాలు

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

తెలంగాణ సగర మహిళా సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ను ఆహ్వానించడం జరిగింది. రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర ఆధ్వర్యంలో మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, మహిళా సంఘం రాష్ట్ర కోశాధికారి జయమ్మ సగర, రాష్ట్ర మహిళా సంఘం సంయుక్త కార్యదర్శిఅస్కాని గాయత్రి సగర, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేందర్ సగర, యువజన సంఘం రాష్ట్ర కోశాధికారి సందుపట్ల సాయి గణేష్ సగర లు ఉన్నారు.

## తెలంగాణలో ఇంటర్మీడియట్

## పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు

### సామాజికవేత్త,బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)



తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులు, కష్టంతో కాకుండా ఇష్టంతో, ఆత్మవిశ్వాసంతో ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించి, తల్లిదండ్రులకు విద్యను బోధించిన ఉపాధ్యాయులకు, పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటూ విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ అన్నారు



## జె వై జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

భువనగిరి, మార్చి 04(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్):

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల తుక్కపురం గ్రామానికి చెందిన సయ్యద్ మగ్దూం అనారోగ్యం తో మృతిచెందారు. విషయం తెలిసిన వెంటనే చరవాణి ద్వారా మృతిని కుటుంబాన్ని తో మాట్లాడి, మనోధైర్యం కల్పిస్తూ, తన వంతు సహాయంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,జె వై జి ఫౌండేషన్ అధినేత, జడల యశీల్ గౌడ్ 5వేలు ఆర్థిక సహాయం అందించి వారి పిల్లల పై చదువుల కోసం సహాయం చేస్తా అని భరోసా కల్పించారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ భువనగిరి మండల అధ్యక్షులు జనగాం పాండు చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నోముల మహేందర్ రెడ్డి, పుట్ట వీరేష్, మాజీ యంపిటిసి రాసాల మల్లేష్, నల్లమాస సత్యనారాయణ, రత్నపురం శ్రీను, బిఆర్ఎస్ యువజన నాయకులు రాసాల లింగాస్వామి, జనగాం మహేష్, పాల క్రాంతి, రాసాల రాజు, రాసాల శరత్, రాసాల క్రిష్ణ, మాకోల్ భాను, గ్రామ పెద్దలు తదితరులు పాల్గోన్నారు.




## తమ సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్

## కు పయనమైన అంగన్వాడి టీచర్ నాయకుల అరెస్టు

మిర్యాలగూడ, మార్చి 4:-( వార్త మిర్రర్ ) రాష్ట్రంలో అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా అంగన్వాడీ టీచర్స్ యూనియన్ నాయకులను వివిధ పోలీస్ స్టేషన్లలో పోలీసులు మంగళవారం ఉదయం అరెస్టు చేశారు. మిర్యాలగూడ పట్టణంలో సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ (సిఐటీయు) యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొంధు పార్వతిలను అరెస్టు చేసి మిర్యాలగూడ ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఉంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మినీ అంగన్వాడీ టీచర్స్ కు గత 10 నెలలుగా వేతనాలు ఇవ్వకుండా పనులు చేయిస్తున్నారని, దీంతో వారు ఇబ్బంది పడుతున్నారని, మినీ అంగన్వాడీ టీచర్స్ పదోన్నతులు కల్పించాలని, గతంలో సమ్మె విరమణ సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఆయా డిమాండ్లతో చలో హైదరాబాద్ నిర్మిస్తున్నారని తెలిపారు. న్యాయమైన కోర్కెలతో ఆందోళన చేపట్టగా అప్రజాస్వామికంగా అరెస్టు చేసినట్టు ఆరోపించారు. అరెస్టులతో తమ ఆందోళనలను అడ్డుకోలేరని వారన్నారు. మండల యూనియన్ నాయకులు ప్రమీలను టూ టౌన్ పోలీసు స్టేషన్లో, వేములపల్లి పోలీస్ స్టేషన్లో నలుగురిని, వాడపల్లి పోలీస్ స్టేషన్లో 9మందిని, మాడ్గులపల్లి స్టేషన్లో ముగ్గురిని అరెస్టు చేసి ఉంచారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తు పై విడుదల చేశారు.

# సైనిక్ పూరిలోని భవన్స్ అరబిందో కళాశాల తీరుపై హైకోర్టు కన్నెర్ర

### హాల్ టికెట్ ఇవ్వక పోవడం చట్ట విరుద్ధం

కాప్రా,వార్త మిర్రర్,మార్చి 4:హాల్ టికెట్ ఇవ్వకుండా విద్యార్థిని వేధిస్తున్న సైనిక్ పురి భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ పై మంగళవారం హైకోర్టు కన్నెర్ర చేసింది. బదిలీ ధ్రువీకరణ పత్రం లేదనే సాకుతో హాల్ టికెట్ ఇవ్వక పోవడం చట్ట విరుద్ధమని కోర్టు వ్యాఖ్యానించింది.తక్షణం హాల్ టిక్కెట్ ఇవ్వాల్సిందిగా కాలేజ్ ప్రిన్సిపాల్ ను ఆదేశించింది .విద్యార్థిని పరీక్షా ఫలితాలు వెలువరించకుండా సీల్డ్ కవర్ లో కోర్టుకు ఇవ్వాలని ఇంటర్మీడియట్ బోర్డును కోర్టు ఆదేశించింది.విద్యార్థి తరుపున హైకోర్టులో ఉచితంగా వాదనలు వినిపించిన న్యాయవాది సుంకర నరేష్ కు విద్యార్థిని కృతజ్ఞతలు తెలిపారు. వివరాల్లోకి వెళితే కాప్రా కమలానగర్ కు చెందిన మైసగోని శ్రీనిధి ఈసిఐఎల్ లోని ఎస్ఆర్డిజి స్కూల్ లో గత సంవత్సరం పదవ తరగతి చదివారు.సదరు యాజమాన్యం ఫీజు చెల్లించలేదనే నెపంతో విద్యార్థినికి ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్ ఇవ్వకుండా వేధించారు.ఈ విషయమై న్యాయవాది సుంకర నరేష్ ను ఆశ్రయించగా హైకోర్టులో కేసు వేసారు.హైకోర్టు పరిధిలోని ఈ అంశంపై ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్ తో సంబంధం లేకుండా సైనిక్ పురి లోని భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ లో విద్యార్థిని జాయిన్ అయ్యింది.బుధవారం నుండి పరీక్షలు ప్రారంభమవుతుండగా కాలేజీ ప్రిన్సిపాల్ ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్ ఇవ్వలేదన్న కారణంతో హాల్ టికెట్ నిరాకరించింది.విద్యార్థిని జీవితాన్ని దృష్టిలో పెట్టుకుని న్యాయవాది సుంకర నరేష్ మంగళవారం ఈ విషయాన్ని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి దృష్టికి లంచ్




మోషన్ రూపంలో తీసుకెళ్లి వాదనలు వినిపించారు.హైకోర్టు తక్షణమే విద్యార్థినికి హాల్ టికెట్ ఇచ్చి పరీక్షలకు సజావుగా హాజరయ్యాయేలా చూడాలని కాలేజీ ప్రిన్సిపాల్ ను ఆదేశించింది.ఆ విద్యార్థిని యొక్క పరీక్షా ఫలితాలు సీల్డ్ కవర్ లో కోర్టుకు సమర్పించాలని ఆదేశించింది.ఈ కేసును ప్రత్యేకంగా చూడాలని తీర్పునిచ్చింది.తదుపరి విచారణకు కాలేజీ యాజమాన్యం హాజరవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది.విద్యార్థిని కుటుంబం సుంకర నరేష్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఖాతాదారుల సేవే ఎస్.బి.ఐ లక్ష్యం

### ఎస్.బి.ఐ ప్రవేశ పెడుతున్న పథకాలపై అవగాహన సదస్సు.

### రాయికల్ ఎస్.బి.ఐ మేనేజర్ దండు పవన్ కుమార్.

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 4

ఖాతాదారుల, వినియోగదారులకు సేవ చేయడమే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లక్ష్యమని జగిత్యాల జిల్లా రాయికల్ బ్రాంచి మేనేజర్ దండు పవన్ కుమార్ అన్నారు. రాయికల్ మండలంలోని ఇటిక్యాల ఉన్నత పాఠశాల లలో మంగళవారం ఉపాధ్యాయ బృందం తో బ్యాంకు పక్షాన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.బి.ఐ ఖాతాదారులకు ప్రవేశ పెడుతున్న పలు పథకాలపై అవగాహన కల్పించారు. సంవత్సరానికి రెండు వేలతో నలభై లక్షల ప్రమాద భీమా సౌకర్యం కలదని, పర్సనల్, హౌసింగ్ తదితర లోన్స్ ఆలస్యం లేకుండా సంబంధిత రిక్వైర్మెంట్స్ డాక్యుమెంట్ల ఆధారంగా వెంటనే రుణాలు మంజూరి చేస్తామని, డెబిట్ కార్డు లతో కూడా గల లాభాలను తెలిపారు. హైదరాబాద్ హైడ్రా కూల్చివేత లో ఎస్.బి.ఐ లోన్ మంజూరు చేసిన ఏ ఒక్క ఇల్లు కూడా కూల్చబడలేదని అంత క్షుణ్ణంగా పరిశీలించి భవిష్యత్తులో కూడా వినియోగదారుడికి నష్టం జరుగకుండా ఎస్.బి.ఐ జాగ్రత్త వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, ఆర్.యు.పి.పి.టి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గాజెంగి




రాజేశం, బ్యాంకు ఎఫ్.వో హరికృష్ణ, రాజ్యలక్ష్మి-శివకుమార్, ఎద్దండి రమేష్ రెడ్డి, హన్మంతరావు, జియావుద్దీన్, ముజాహిద్, నాగలక్ష్మి, స్వర్ణలత, శ్రీలత పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### రాయికల్ ఎస్సై సుధీర్ రావు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 4

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటేనే చదువులో రాణించవచ్చు అని రాయికల్ ఎస్సై సుదీర్ రావు అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విస్డం హై స్కూల్ నూతన భవనంలో జగిత్యాల ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు కళాబృందం జగిత్యాల వారిచే ఏర్పాటు చేసిన సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలన, ట్రాఫిక్ నియమాలు, సామాజిక రుగ్మతలు, మూఢనమ్మకాలు, ఆధునిక చట్టాలపై అవగాహన అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రమశిక్షణగా ఉంటూ తల్లిదండ్రులు గురువులకు గౌరవం ఇస్తేనే భవిష్యత్తులో ఉన్నత స్థానం పొందవచ్చు అని అన్నారు. అనంతరం హై స్కూల్ విద్యార్థులకు పవర్ ఆఫ్ సెల్ఫ్ కంట్రోల్ అనే అంశం మీద సీనియర్ సైకాలజిస్ట్ శ్రీహరి తిరునగరి విద్యార్థులకు అవగాహన కలిగించారు. సామాజిక మాధ్యమాలు టీవీ, వీడియో గేమ్స్ ల కంట్రోల్ ఉండాలన్నారు. తల్లిదండ్రులు ఇంట్లో బయట మీ పిల్లలను వారి ప్రవర్తనను నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. డిజిటల్ కోచ్ లు విశ్వక్సేన్, అమీర్, ఉదయ్ లు తల్లిదండ్రులకు డిజిటల్ ఎడ్యుకేషన్ పై అవగాహన కలిగించారు. సాఫ్ట్ స్కిల్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు



ధృవపత్రాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఇంపాక్ట్ ట్రేట్కనర్ పావని, హెడ్ కానిస్టేబుల్ లింగమూర్తి, అశోక్, పోలీస్ కళాబృందం ఇంచార్జ్ కమల్, సింగర్ రమేష్, పోషకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురం మండల రైతంగా మనుగడ కోసం కృష్ణనది

## జాలాల తో రాచకొండ రిజర్వాయర్ సాధన లక్ష్యంగా పోరు బాట

### ఏపూరి సతీష్



సంస్థాన్ నారాయణపూర్, మార్చి 04(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్): అటు గోదావరి ఇటు కృష్ణ నది జాలాలు పారుతున్న నడిగడ్డన ఉన్న మన ప్రాంతం అయినా నారాయణపురం మండలం కరువు పరిస్థితి వల్ల దురబిక్షం ఎదురుకుంటుంది. భూగర్భ జలాల పై ఆధారపడ్డ మనం అతివృష్టి, అనావృష్టి ల చేత ప్రతి ఏడాది దినదిన గండంగా బతుకుతున్న రైతుల పక్షాన పోరు సంకల్పం చేయకపోతే భవిష్యత్తు లో మనుగడ లేదు. దశాబ్దాల కాలంగా కరువుతో అల్లాడుతున్న ఈ ప్రాంతము ఎడారిగా మరి ప్రమాదం పొంచి ఉన్నది. నేను సైతం ఒక రైతుగా, ఈ నిర్ణయం చేస్తున్నాను... గతంలో కూడా అన్ని రాజకీయ పార్టీలతో కలిసి అనేక కార్యక్రమాలు చేసాము... మనమంతా ఏకమై రాచకొండ రిజర్వాయర్ సాధన కొరకు పోరు బాట పట్టీ దానిని సాధించే వరకు ముందుకు నడుద్దామని ఈ ప్రాంత మేధావులను, ఉద్యమ నాయకులను, కవులను, కళాకారులను, రాజకీయ నాయకులను, రైతులను, వివిధ రంగాలలో ఉన్న వారిని కోరుతున్నాను...త్వరలో కార్యాచరణ రూప కల్పన చేస్తాను...



## ఎల్లమ్మ తల్లి పండుగ పూజలో పాల్గొన్న

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జడల యషీల్ గౌడ్

భువనగిరి, మార్చి 04(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్):

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ కార్యకర్త బుగ్గ కనకరాజు స్వగృహంలో ఎల్లమ్మ తల్లి పండుగ పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, జె వై జి ఫౌండేషన్ అధినేత జడల యశీల్ గౌడ్అనంతరం వారికి కుటుంబ సభ్యులు శాలువాతో సత్కరించారు.పిలవగానే వచ్చినందుకు యషీల్ గౌడ్ కి కనకరాజు వారి కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్, మండలం యూత్ నాయకులు ముల్లె నాగేంద్ర బాబు, గ్రామశాఖ యూత్ అధ్యక్షులు గుండ్ల భాను ప్రసాద్, పార్టీ కార్యకర్తలు బుగ్గ ఎమేష్ ఎల్లేష్ రమేశ్,ఎల్లయ్య తధితరులు పాల్గొన్నారు





## మాధారం సీతారామాం

## జనేయ స్వామిని దర్శించుకోవడం మహాభాగ్యం

### - ముఖ్య అతిథిగా బీజేపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ మార్చ్ 4 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండల కేంద్రంలోని మాదారం గ్రామంలో ప్రతి నెల తొలి మంగళారాన్ని పురస్కరించుకొని సీతారామాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు, నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు,ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరవడం జరిగింది. ఆలయ కమిటీ ఆయనకు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలకడం జరిగింది.హనుమాన్ పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.అదే విధంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయ స్వామి హనుమాన్ చాలీసా పారాయణం లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఊర్కొండ మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ చాలీసా భక్త బృందం,గ్రామ భక్తులు, వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## మీర్పేట్ హెచ్.బి కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే బండారి

కాప్రా,వార్త మిర్రర్,మార్చి 4:మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ మంగళవారం పర్యటించారు.ఈ సందర్భంగా మీర్పేట్ హెచ్.పీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ వెనకాల పెండింగ్ లో ఉన్న బాక్స్ డ్రైన్ వర్క్ ను వారి దృష్టికి తీసుకురాగా ఆ ప్రాంతాన్ని సందర్శించి సానుకూలంగా స్పందించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ బాక్స్ డ్రెయిన్ వర్క్ ను రానున్న వర్షాకాలం లోపు పూర్తి చేసినట్లయితే కాలనీవాసులకు ఇబ్బందులకు గురికాకుండా ఉంటుందని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి వివరాలు తెలుసుకున్న జోన్ కమిషనర్ త్వరలోనే కార్యచరణ చేపడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి,కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్,ఈఈ నాగేందర్,డీఈ బాలకృష్ణ,ఏఈ లింగారవు,స్థానిక నాయకులు చారి,బాలయ్య గౌడ్,పూస రమేష్,నిసార్,అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.



## నువ్వులలో మేలైన యాజమాన్య పద్ధతులపై అవగాహన సదస్సు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 4

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, జగిత్యాల, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ దత్తత గ్రామమైన రాయికల్ మండలం అల్లిపూర్ రైతు వేదిక వద్ద మంగళవారం రోజున నువ్వులలో మేలైన యజమన్య పద్ధతులపై 'అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శాస్త్ర వేత్త డా.డి.పద్మజ మాట్లాడుతూ నువ్వులు- యాజమాన్యం, విత్తనోత్పత్తిలో మెలకువలపై క్లుప్తంగా వివరించారు. శాస్త్రవేత్త డాం.ఎన్. బలరాం మాట్లాడుతూ నువ్వులు మరియు వివిధ పంటలు తెగుళ్ళు యాజమాన్యం గురించి వివరించారు. శాస్త్రవేత్త వై. స్వాతి, పురుగుల యాజమాన్య గురించి వివరించారు. డా.డి.వి. రజినీదేవి మరియు ఇంచార్జి -దత్తత గ్రామం, నువ్వుల మార్కెటింగ్ మరియ విలువల జోడింపు గురించి వివరించారు. అనంతరం నువ్వు క్షేతాలలను సందర్శించగా మక్రోఫోమినా వేరు కుళ్లు - తెగులు గమనించి దాని నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రా.. . ఒక లిటర్ నీటిలో కలిపి వేరు తడిచేలా పిచికారీ చేయడం. అదేవిధంగ ఆకుముడత మరియు కాయతొలిచే పురుగు గమనించగాం. వీటి నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రా. లేద క్లోరిపైరిఫాన్ 2.5 మి.లి. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సంచించడం జరిగింది. ఈ కార్యక్రమ%శీ%లో వ్యవసాయ విస్తరణ అధికారిని సుమలత , ఎఫ్ పి ఓ చెర్మన్ అత్తినేని శంకర్, గ్రామ రైతులు (41) మంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్స్ అక్రమ అరెస్టులు అన్యాయం

### - తుమ్మల వీరారెడ్డి

మిర్యాలగూడ మార్చి 4:- (వార్త మిర్రర్) అంగన్వాడి టీచర్స్ అరెస్టు అక్రమం, అన్యాయమని టీచర్స్ హెలోర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. అంగన్వాడి సమస్యల పైన రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్, కమిషనర్ లకు అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కేవలం వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయించుకున్నామన్నారు. మినీ అంగన్వాడి కేంద్రాలలో పది నెలల నుండి వేతనాలు లేక ఇబ్బంది పడుతున్నారని, సమస్యలను వినతిపత్రం ద్వారా తెలియజేయాలని ఆనుకున్నామన్నారు. దీనికి ముందస్తుగా పోలీసులు రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లను సిఐటియు నాయకులను అరెస్టు చేస్తున్నారు దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీస్ అధికారులతో కూడా మాట్లాడటం జరిగిందని, ఎవరు పోలీస్ స్టేషన్ లో ఉండవలసిన అవసరం లేదు అందరూ వెళ్లిపోవాలన్నారు.




## విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా ఉన్నత విద్యతో మంచి మార్గంలో ముందుకు నడవాలి

### ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, మార్చి 4:- (వార్త మిర్రర్)

మిర్యాలగూడ పట్టణంలోని అభ్యాస్ టెక్నో విద్యాసంస్థల 9 ,10 విద్యార్థుల ఫేర్వెల్ డే ను మిర్యాలగూడ పట్టణంలోని టిఎన్ఆర్ గార్డెన్స్ లో చైర్మన్ వంగాల నిరంజన్ రెడ్డి-పుష్పాలత లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని, పాఠశాల చైర్మన్ వంగాల నిరంజన్ రెడ్డి పుష్పలతల పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బిఎల్ఆర్ మాట్లాడుతూ... విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత విద్యను అభ్యసించి మంచి మార్గంలో ముందుకు నడవాలని, పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి ఉన్నత విద్య ను అభ్యసించి పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలన్నారు.పాఠశాల చైర్మన్ వంగాల నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ... 2008లో 140 మంది విద్యార్థులతో ప్రారంభమై నేడు 1500 మంది విద్యార్థుల సంఖ్యను కలిగి ఎందరో విద్యార్థులను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దామన్నారు. పాఠశాలలో క్రమశిక్షణతో పాటు కల్చరల్ ఆక్టివిటీతో పాటు అన్ని రంగాలలో ముందుంటారని, విద్యాసంస్థ స్థాపించినప్పటి నుండి నేటి వరకు విద్యార్థులు ఉత్తీర్ణతలో ముందుంటున్నారని అలాగే జిల్లా స్థాయిలో మా సంస్థకు మంచి పేరును తెచ్చి పెడుతున్న విద్యార్థులకు తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. చదువే అన్నిటికంటే విలువైనదని, ప్రతి విద్యార్థి భవిష్యత్తులో మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని కోరారు. విద్యార్థులు ఇప్పటివరకు వివిధ దేశాలలో సాఫ్ట్వేర్, డాక్టర్లు.. ఇంజనీర్లు అయ్యారని వారి లాగానే ప్రతి ఒక్క విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థానాలోకి వారన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ వీడ్కోలు సమావేశంను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి,మాజీ ఎం పి టిసి బెజ్జం సాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండు, ఫ్లోర్ ఇన్చార్జి లు సలాకర్, నరసింహారెడ్డి, నాగ లక్ష్మి..ఉపాధ్యాయులు ఉపాధ్యాయనీలు విద్యార్థుల తల్లిదండ్రులు, డ్యాన్స్ మాస్టర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ పాఠశాలకు పంపిన షూస్ లకు అదనపు పైకం వసూలు చేసిన జడ్పి బాలికల ఉన్నత హెచ్ఎంను సస్పెండ్ చేయాలి

### ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ

మిర్యాలగూడ మార్చి 4:- (వార్త మిర్రర్ జిల్లా కలెక్టర్ నిధులతో వచ్చిన షూస్ లకు అదనపు డబ్బులు వసూలు చేసిన మిర్యాలగూడ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మకు సమర్పించిన వినతిపత్రంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడుపి ఎం.జగన్ నాయక్ మాట్లాడుతూ గతంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా కోన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి చేయడం కోసం జిల్లాలో కొన్నింటిని ఎంపిక చేశారు. అందులో బాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద మధ్యతరగతి విద్యార్థులకు స్కూల్, యూనిఫాం, బెల్ట్, షూ స్వయంగా కలెక్టర్ నిధుల నుంచి విద్యార్థులకు ఉచితంగా ఇచ్చారు. మిర్యాలగూడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పేద మధ్యతరగతి ఎస్సి, ఎస్టీ, బిసి విద్యార్థుల దగ్గర విద్యార్థుల కు ఇచ్చిన షూకి ట్రాన్స్ పోర్ట్ చార్జీలు ఇవ్వాలని హుకుం జారీ చేసి ఆయా తరగతి టీచర్లను ఇబ్బంది పెట్టి విద్యార్థినిల దగ్గర ఒక్కోక్కరి దగ్గర 20నుంచి 50రూపాయలు సుమారు 50,000 వేల రూపాయలు వసూలు చేస్తున్నారనిఆరోపించారు. పాఠశాలలో సుమారు 800మంది పేద మధ్యతరగతి విద్యార్థులు మారుమూల గ్రామిణ ప్రాంతాల నుండి వచ్చి ప్రభుత్వ వసతి గృహాల్లో వుండి చదువుకుంటున్న విద్యార్థుల దగ్గర ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్వయంగా గత జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఉచిత వస్తువులకు కూడా విద్యార్థుల దగ్గర డబ్బు లు వసూలు చేయడం దుర్మార్గం ఈ పాఠశాలను ప్రస్తుతం జిల్లా కలెక్టర్ పరిశీలించి అనేక లోటుపాట్లున్నాయని స్వయంగా జిల్లా కలెక్టర్ మందలించిన మిర్యాలగూడ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తీరులో ఏమాత్రం మార్పు రాలేదని పేద మధ్యతరగతి విద్యార్థుల



రక్తాన్ని తాగుతున్న మిర్యాలగూడ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని తక్షణమే సస్పెండ్ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొస్తున్నామన్నారు. తక్షణమే విద్యార్థుల దగ్గర తీసుకున్న డబ్బులను తిరిగి ఇచ్చేంతవరకు ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందని అన్నారు. ఇలాంటి ప్రధానోపాధ్యాయులు ఉన్నందున ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గడానికి ప్రధాన కారణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి చేయాలని పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన చదువు అందించాలని దృఢ సంకల్పంతో ఉంటే జడ్పి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తీరు దేవుడు వరమిచ్చిన పూజారి కనికరించలేదన్న రీతిలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే ప్రదానోపాధ్యాయులను విధులనుండి తొలగించాలని కోరారు. కార్యక్రమంలో ప్రసన్న, మౌనిక, రాధిక, వరలక్ష్మి, భూలక్ష్మి, రాణి పాల్గొన్నారు.

## మిర్యాలగూడ నియోజవర్గం లో తాగునీటి సమస్య ఉండకూడదు

### పరిశ్రమల ప్రాంతాలలో తాగునీరు అందించాల్సిన బాధ్యత యాజమాన్యాలు తీసుకోవాలి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, మార్చి 4:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని ఏ గ్రామంలో తాగు నీటి సమస్య ఉండకూడదని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, నీటిపారుదల శాఖ, విద్యుత్ శాఖ, మున్సిపల్ అధికారులు అధికారులతోసబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ఎక్కడా కూడా తాగునీటి కొరత లేకుండా కరెంట్ కోత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డిఎఓ శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్ ఎన్.హరిబాబు, ఎంపీడిఓలు ఎం.శేషగిరిశర్మ, శ్రీనివాస్ మూర్తి, విజయకుమారి, మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్, నీటిపారుదల, మిషన్ భగీరథ, ఆర్డబ్లుఎస్, మున్సిపల్ శాఖల డిఇఇలు గోపినాథ్, ఎండి. అన్వర్, వెంకట్ రెడ్డి, వెంకన్న, విద్యుత్ డిఇ శ్రీనివాస్ సుధీర్ కుమార్, ఎడిఇ కె.రవికుమార్, ఎఇఇ రవీందర్ రెడ్డిలున్నారు. అనంతరం దామరచర్ల మండలంలో ఇండియన్ సిమెంట్, అంబుజా సిమెంట్(పెన్నా) యాజమాన్యంతో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ యాజమాన్యంతో మాట్లాడుతూ ఇండియన్ మరియు అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ పరిసరాల్లో ఉన్న ప్రతీ గ్రామంలో త్రాగు నీటి సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఫ్యాక్టరీ యాజమాన్యం తీసుకోవాలని సూచించారు. పరిసరాలలో ఉన్న గ్రామాలకు కావాల్సిన విద్య, వైద్య మౌలిక వసతులు సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా గ్రామాలకు అందజేయాలని సూచించారు.దామరచర్ల



మండలంలోని వాడపల్లి, ఇర్కిగూడెం, గణేష్ పాడ్, శూన్యపాడు గ్రామాలలో త్రాగు నీరు లేక ప్రజలుల్ ఇబ్బందులు పడుతున్నారని ఆ గ్రామాలలో తమ సొంత ఖర్చులతో వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి గ్రామస్థులకు ఉచితంగా ఆర్ఓ వాటర్ కిట్స్ పంపిణీ చేయాలని సూచించారు. అనంతరం అధికారులతో కలసి వాడపల్లి మిషన్ భగీరథ ప్లాంట్ లో ఫిల్టర్ బెడ్ పరిశీలించారు. దామరచర్ల మండలం చుట్టూ గ్రామాలకు నీటి కొరత లేకుండా సరఫరా చేయాలని ఆదేశించారు. ఆయన వెంట దామరచర్ల తహసిల్దార్ జవహర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి

### సీఐటీయూ జగిత్యాల జిల్లా కమిటీ వినతి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 4 గ్రామ పంచాయతీ సిబ్బంది యొక్క వేతనాలు పై ట్రెజరీ లో పెండింగ్ లో ఉన్న వేతనాలు పై మరియు పలు సమస్యల పై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ గౌరవ జిల్లా పంచాయతీ అధికారి కి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ప్రతి నెలా గ్రీన్ ఛానల్ ద్వారా 2025 జనవరి ఒకటి నుండి వేతనాలు చెల్లిస్తామని ప్రకటించిన విధంగా వేతనాలు చెల్లించాలని ఎస్.టి.ఓ ట్రెజరీ లో నిలిసిపోయిన బకాయి (పెండింగ్) వేతనాలు విడుదల చేయాలని పంచాయతీ ల బ్యాంక్ ఖాతా ల పై ఫ్రీసింగ్ ఎత్తివేయాలని , వేసవి కాలం ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఒక పూట పని కల్పించాలని కోరుతూ కావున తమరు జోక్యం చేసుకొని పైన పేర్కొనబడిన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో సందర్భంగా కార్మికుల వేతనాలకు బడ్జెట్ కేటాయించాలని ట్రెజరీ లో నిలిసిపోయినా వేతనాలు బిల్లులను విడుదల చేయించాలని తక్షణమే కార్మికులకు వేతనాలు అందే విధంగా చర్యలు తీసుకొనగలరని, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ



తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జగిత్యాల జిల్లా కమిటీ తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో కార్యదర్శి పులి మల్లేశం, సాతాళ్ల రాజేందర్, బుగ్గారము మండల అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు బేర సంతోష్ పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో ప్రజా సమస్యలు తెలుసుకుని ప్రజాపోరు

### ప్రజాభివృద్ధికై పని చేసేది కయూనిస్టులే

### సీపీఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లేష్

మిర్యాలగూడ, మార్చి 4:-( వార్త మిర్రర్) దేశంలో హిందూత్వ శక్తులను ఎదిరించి.. ప్రజాభివృద్ధి కోసం పనిచేసేది, ప్రజల సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డి.మల్లేష్ అన్నారు. మంగళవారం సీపీఐ(ఎం) మిర్యాలగూడ కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో బీజేపీ నాయకత్వంలో నడుస్తున్న ఎన్డిఏ కూటమి అరాచక శక్తులను ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న ఎన్డిఏ కూటమి కులం, మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను పెంచుతోందని విమర్శించారు. కింది నుంచి పై వరకు ప్రతి సంస్థలో, ప్రభుత్వ శాఖల్లో ఆర్ఎస్ఎస్ అనుచరులను చొప్పించి.. ప్రస్తుత రాజ్యాంగాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఒకవైపు ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు పెట్టుబడిదారులకు అప్పనంగా కట్టబెడుతూ నిరుద్యోగ సమస్యను పెంచుతోందని, మరోవైపు నిత్యావసర సరకుల ధరలను పెంచుతూ ప్రజలను ఆకలితో అలమటించేలా వ్యవహరిస్తోందని విమర్శించారు. దేశం బాగా అభివృద్ధి చెందుతోందని చెప్తూ.. దేశ ఆర్థిక వ్యవస్థ అంతా కేవలం టాటా, బిర్లా, ఆదాని, అంబానీల చేతుల్లో ఇరికించారని మండిపడ్డారు. ప్రభుత్వ విధానాలు ఇలా ఉండగా ప్రజల కష్టాలకు, పేదరికానికి, కారణం పాపంపెరుగిపోవడమేనని అనడం విడ్డూరమన్నారు. పెట్టుబడిదారుల దోపిడీని కప్పిపుచ్చడానికే ఇలాంటి వాదనలన్నారు. కుంభమేళాలో గంగానది నీరు పూర్తిగా కలుషితమైందని శాస్త్రజ్ఞులు చెబుతుంటే ఆ నీళ్లు తాగొచ్చని స్వయంగా ఉత్తరప్రదేశ్ సిఎం, మంత్రులు, కేంద్ర మంత్రులు చెప్పడం అవివేకమన్నారు. మరోవైపు



రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై విద్వేషపూరిత వాఖ్యలు చేయడం సామాజిక విద్వేషమేనని అన్నారు. ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే అసెంబ్లీ నుంచి అంబేద్కర్, భగత్ సింగ్ చిత్రపటాల్ని తొలగించి మోదీ చిత్రపటాన్ని పెట్టడం సమాజానికి సిగ్గుచేటని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో లౌకిక వ్యవస్థను కాపాడుతూ విద్య, వైద్యం, ఉద్యోగం, సమస్యల పరిష్కారం కోసం పనిచేయకుండా ఏ దేశం అభివృద్ధి చెందదని చరిత్ర చెబుతుందన్నారు. దేశ ఆర్థిక, సామాజిక వ్యవస్థ, రాజకీయ వ్యవస్థ సరైన దారిలో ఉండాలంటే కార్మికులు, కర్షకులు, ప్రజానీకం ఐక్యమై ఉధృత పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలు ఎదురుకుంటున్న సమస్యల అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం సిపిఎం ప్రజాపోరు కార్యక్రమం అన్ని గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎంజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎం.రవినాయక్, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, మండల నాయకులు పిల్లుట్ల సైదులు, కందుకూరు రమేష్ బాబు, చనగని సైదమ్మ, గోవిందరెడ్డి, పొదిల శ్రీను, చౌగాని వెంకన్న, కన్నెకంటి రామకృష్ణ, నంద్యాల వేణుదర్రెడ్డి, ఉన్నం వెంకటేశ్వర్లు, బొగ్గారాపు కృష్ణయ్య, కోర్నెడ్డి వెంకటరెడ్డి, మంగ, జిల్లా నగేష్ పాల్గొన్నారు.

## చికెన్ పై అపోహలు నమ్మొద్దు - గుండె గణేష్ ముదిరాజ్

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :గత కొన్నాళ్ళు గా చికెన్ తింటే బర్డ్ ఫ్లూ వ్యాధి వస్తుందనే ఊహగానాలు వచ్చిన నేపథ్యంలో ప్రజలు చికెన్ తినడం మానేశారని, కానీ వైద్యులు మాత్రం చికెన్ తినమనే చెప్తున్నారు కాబట్టి అపోహలు వీడాలని బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ తెలిపారు. వెంకబ్ చికెన్ సౌజన్యం తో మియాపూర్ డివిజన్ పరిధిలోనీ హెచ్ ఎం టి స్వర్ణ పూరి కాలనీ మెయిన్ రోడ్డు పై ఉన్న ఎలందర్ బాయిలర్స్ వారి స్నేహ చికెన్ సెంటర్ నిర్వాహకులు వేముల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో 200 కిలోల ఫ్రీ చికెన్ ఫ్రై, 2 వేల గుడ్లు ఉచితంగా పంపిణి కార్యక్రమాన్ని బిజెపి డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ తో కల్సి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ప్రజలు చికెన్ పై అపోహలు వీడాలని, చికెన్, గుడ్లు బాగా ఉడికించి తినవచ్చని వైద్యులు తెలిపారని అయన అన్నారు. ఎక్కడో ఒకచోట వచ్చిన అనుమానం వార్తను చెడు ప్రచారం చేయడం వల్ల వ్యాపారులు తీవ్రంగా నష్ట పోయారని తెలిపారు. ఇప్పుడు ప్రజలు యదేచ్చగా చికెన్, గుడ్లు



తినవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో రాము, శివ, నరేష్, శ్రీనివాస్, పాపన్న, తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

మిర్యాలగూడ, మార్చి 4:-( వార్త మిర్రర్) -ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఈనెల 5 నుంచి ఏర్పాటు కానున్నాయి. ఇంటర్ పరీక్షలకు మిర్యాలగూడ పట్టణంలో ఏడు కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలకు హాజరై విద్యార్థులకు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు అధికారులు పేర్కొన్నారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులు పరీక్ష ప్రారంభమైన ఐదు నిమిషాలు లోపు పరీక్ష హాలులోకి వెళ్లేందుకు అవకాశం కల్పించారు. మిర్యాలగూడ పట్టణంలోని కేఎల్ఎన్ జూనియర్ కళాశాల, హనుమాన్ పేటలోని కేఎల్ఎన్ బాలికల (సాకేత) జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, హనుమాన్ పేట బైపాస్ సమీపంలోని సాంఘిక గురుకుల రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాల, వాగ్దేవి జూనియర్ కళాశాల, సీనాప్సి జూనియర్ కళాశాల, శ్రీ గౌతమి జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ తో సిబ్బందిని నియమించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షలు జరిగే సమయంలో మిర్యాలగూడ పట్టణంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని అధికారులు ఆదేశించారు.




## వైభవంగా నక్కలగుట్ట నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 4

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో శ్రీ నక్కలగుట్ట నరసింహస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం రోజు ఆలయ కమిటీ నిర్వాహకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేములవాడ రాజరాజేశ్వర పుణ్యక్షేత్ర అర్చకులు గిరిధరాచార్యుల పర్యవేక్షణలో వెంకటరమణ, వెంకటకృష్ణ సమక్షంలో పూజలు అందుకున్న నృసింహుడు. కల్యాణ మహోత్సవ కార్యక్రమ అనంతరం భక్తులు వారి మొక్కులు చెల్లించుకొని తీర్థ ప్రసాదాలు, ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాలు స్వీకరించారు. సాయంకాలవేల రథంలో నరసింహ స్వామీ సతీ సమేతంగా భూపతీపూర్ పుర వీదులగుండ బయలు దేరి భక్తులకు దర్శన భాగ్యం కలిగించాడు. జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, బి జే పి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జి డా.భోగ శ్రావణి లు నరసింహ స్వామీ ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న దానం కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో అధిక మొత్తంలో భక్తులు హాజరై స్వామి వారి కృపకి పాత్రులయ్యారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సంకోజీ మహేష్, జక్కుల చంద్ర శేఖర్, మహేశ్వర్ రావు, నిమ్మల శేఖర్, ముత్యం రెడ్డి, మహిళలు, గ్రామ ప్రజలు, తదితరులు హాజరయ్యారు.




## స్పోర్ట్స్ కిట్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

పీ. ఏ.పల్లి మార్చి 04 వార్త మిర్రర్ :క్రీడల ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు శారీరిక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. పీఏపల్లి మండలంలోని అజ్మాపురం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో లయన్ రేపాల మదన్మోహన్ ఆర్థిక సాయంతో అందించిన స్పోర్ట్స్ కిట్లను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు ఉన్న స్థితి ఉన్నత స్థితికి ఎదగడం కోసం అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు లయన్స్ క్లబ్ సంస్థల యొక్క సహకారంతో స్పోర్ట్స్ కిట్టును సద్వినియోగం చేసుకొని విద్యతో పాటు క్రీడల్లో సైతం రాణించాలని తెలిపారు. ప్రతి విద్యార్థిలో క్రీడాశక్తిని గుర్తించి క్రీడల వైపు రాణించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం జగదీశ్వర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ చీదేళ్ళ వెంకటేశ్వర్లు దాచేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు ఉన్నారు.



## అల్లీపూర్ శ్రీవాణి ఈ టెక్నో స్కూల్ లో ఘనంగా సైన్స్ ఎగ్జిబిషన్

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 4 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ శ్రీవాణి ఈ టెక్నో స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ రకరకాల సైన్స్ ఎగ్జిబిట్స్ ని తయారు చేసి పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్లో వాటి యొక్క పనిచేయు విధానం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథితులుగా వార్త మిర్రర్ రిపోర్టర్ తిరుమల శంకర్, నాయకులు రత్నాకర్ రావు, పోతు శ్రీనివాస్, శ్రీకాంత్, తిరుమల రాజు విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిషన్ ను సందర్శించి విద్యార్థినీ, విద్యార్థులు తయారు చేసినటువంటి సైన్స్ ఎగ్జిబిట్స్ యొక్క పనిచేయు విధానం గురించి అడిగి తెలుసుకొని అభినందించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ అత్తినేని శంకర్ మాట్లాడుతూ సైన్స్.. మన దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. నేటి ఆధునిక ప్రపంచంలో సైన్స్ లేని జీవితాన్ని మనం ఊహించలేం. ఈ ప్రపంచాన్ని శాసిస్తున్నది.. నడిపిస్తున్నది.. సైన్స్ మాత్రమేనన్న విషయం మనందరికీ తెలిసిందే అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అత్తినేని శంకర్, డైరెక్టర్ అత్తినేని భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో యువతకు ప్రాధాన్యతనిచ్చి అధిక నిధులు కేటాయించాలి

## యూత్ డిక్లరేషన్ హామీలన్నింటిని అమలు చేయాలి



కొండ మల్లేపల్లి మార్చి 04 వార్త మిర్రర్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాబోయే వార్షిక బడ్జెట్ లో యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలని,యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.మంగళవారం నాడు కొండ మల్లేపల్లి మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని హామినిచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా నిరుద్యోగ భృతి గురించి ఊసేత్తడం లేదని అన్నారు.రాబోవు వార్షిక బడ్జెట్ లో నిరుద్యోగ భృతి కి నిధులు కేటాయించాలని,యువతకు ఉపాధి అవకాశాలకు 1000 కోట్ల రూ, లతో యూత్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియమాక నోటిఫికేషన్స్,పరీక్షల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా ఫిబ్రవరిలో జాబ్ క్యాలండర్ ను ప్రకటించినా ఇప్పటి వరకు అమలు చేయడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా లక్షలాదిమంది నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉద్యోగ నియమకాలను చేపట్టాలన్నారు.ఉద్యోగాలు ఇచ్చేంతవరకు ప్రతినిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి నాలుగువేల రూపాయలు ఇవ్వాలని అన్నారు.గత ప్రభుత్వం నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేయడంతో తీవ్రమైన ఇబ్బందులుపడ్డారు.కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన తప్పులను చేయకుండా నిరుద్యోగ యువతకు పారదర్శకంగా ఉద్యోగాల నియమకాలు చేపట్టాలన్నారు.యూత్ డిక్లేరేషన్ హామీలన్నింటిని ప్రభుత్వం అమలు చేయాలన్నారు.ఈ సమావేశంలో ఎస్.ఎఫ్.ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్ ,పెద్ది శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ పల్లా పర్వత్ రెడ్డి 28వ వర్ధంతి




దేవరకొండ మార్చి 04 వార్త మిర్రర్ దేవరకొండ తాలుకా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ పల్లా పర్వత్ రెడ్డి 28వ వర్ధంతి సందర్బంగా దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూలి.....నల్లగొండ జిల్లా దేవరకొండ ప్రాంతంలో తెలంగాణ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితులై 1951లో కమ్యూనిస్టు పార్టీలో చేరి చివరి వరకు కొనసాగిన మహనీయులు కామ్రేడ్ పల్లా పర్వతరెడ్డి. భూస్వాములు, దొరలు గ్రామాలలో పెట్టి చేయించుకుంటూ భూమిలేని పేదలు, కూలీనాలీలను నానా కష్టాలు గురి చేయడాన్ని కౌలు శిస్తుల వసూలు పేరుతో అధిక గల్లా వసూలు చేయడం, భూస్వాముల కింద ఉన్న ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని దున్నేవానీకే భూమి కావాలని కమ్యూనిస్టూ పార్టీ రైతు సంఘాల పిలుపుతో దేవరకొండ ప్రాంతంలో రైతు కూలీల సంఘాలను ఏర్పాటు చేస్తూ దేవరకొండ ప్రాంతంలో ఉద్యమాన్ని వారి సహచరులైన ఉజ్జిని నారాయణ రావు, బొడ్డుపల్లి రామశర్మ, పగిడిమర్రి మల్లప్ప తదితరులతో కలిసి ఉద్యమాన్ని విస్తరింపజేశారని,1962లో పెదవుర నియోజకవర్గం నుంచి పల్లా పర్వతరెడ్డి గారు, దేవరకొండ నియోజకవర్గం నుండి ఎలిమినేటి పెద్దయ్య గారు సిపిఐ నుండి శాసనసభకు ఎన్నికై దేవరకొండ ప్రాంత అభివృద్ధికి కృ చేశారు. 1964లో అధనపు శిస్తు విధించడానికి వ్యతిరేకంగా 60 రోజులు సత్యాగ్రహానికి ప్రత్యక్షంగా నాయకత్వం వహించి తగ్గించేవ ఉద్యమించారు. దున్నేవాడికే భూమి ఇవ్వాలని సిపిఐ పిలుపుతో 1969-70లో దేవరకొండ ప్రాంతంలో వేలాది ఎకరాల చెట్లు లేని ప్రభుత్వ అటవీ భూములు, పోరంబోకు, బంజర భూములను, భూస్వాముల కింద ఉన్న అదనపు భూములను ఆక్రమించి పేదలకు పంచడంలో ముఖ్యపాత్ర పోషించారు. 1970లో దేవరకొండ సమితి అధ్యక్షులుగా ఎన్నికై ప్రజల మధ్యనే ఉంటు ప్రజల హృదయాలను చూరగొన్న నేత పల్లా పర్వతరెడ్డి అని,నీతికి, నిజాయితీకి, నిస్వార్ధానికి మారుపేరుగా నిలిచిన వ్యక్తిగా ప్రజల మన్ననలు పొందారు. దుర్భిక్ష ప్రాంతంగా ఉన్న దేవరకొండ ప్రాంతానికి కృష్ణా జలాలు అందించాలని నిర్వహించిన ఉద్యమంలో వారి కృషి ఎనలేనిది.నల్లగొండ జిల్లా రైతు సంఘం అధ్యక్షులుగా 1978-86 వరకు పనిచేశారు. సిపిఐ జిల్లా, రాష్ట్ర సమితి సభ్యులుగా, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులుగా 1989 వరకు పార్టీ ప్రజాసంఘాల బాధ్యతలో పని చేశారు. వారు మన నుండి విడిపోయి 28సంవత్సరాలు గడుస్తున్నాయని .భారత కమ్యూనిస్టు దేవరకొండ తాలూకా పార్టీ కార్యాలయానికి స్థలం సేకరించి 1974లో శంకుస్థాపన చేసి పార్టీ కార్యాల నిర్మాణానికి అన్ని విధాలుగా సహకారం అందించి పూర్తిచేశారని అయన సందర్బంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దేపా సుదర్శన్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు తూబుచ్చిరెడ్డి, పార్లపల్లి కేశవరెడ్డి,వలమల్ల ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి జూలూరి వెంకట్రాములు,మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి,ఎండి మైనోద్దీన్,నాగవరం వెంకటేశ్వర్ రావు,కిన్నెర యాదయ్య,జక్కా మాధవ రెడ్డి,పగిళ్ళ బుచ్చయ్య, ఏషామోని మల్లేష్,జూలూరి జ్యోతిబసు,అలామోని మల్లయ్య,కిన్నెర భారీములు,ఎండి జాకీర్, రాజమల్లయ్య, పల్లె భారీములు, పెరుమాండ్ల లాలయ్య,పుప్పాల గిరి, అమనగంటి నర్సిరెడ్డి,ఎస్ పాండు, వి బక్కయ్య తదితరులు ఉన్నారు.

# తార్నాక కందర్ డయాబెటిస్ సెంటర్ ఆధ్వర్యంలో

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుక..... వరల్డ్ ఒబెసిటీ డే కార్యక్రమం







సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 5.... కందర్ డయా బెటిస్ సెంటర్ ఆధ్వరంలో మంగళవారం సాయంత్రం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అదేవిధంగా క్షుదిర%శీ% మెమోరియల్ డియాబెటిక్ కంపాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరల్డ్ ఒబెసిటీ డే వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా ఓబేసిటీ వ్యాధి పై డా. హరికుమార్ అవగాహన కల్పించారు. ఉబకాయం పట్ల ప్రజలు తగిన ఆహార నియమాలు పాటించాలని సూచించారు. ఉబకాయం నివారణ, చికిత్స ఎంపిక లు వంటి విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రముఖ మధుమేహ వ్యాధి నిపుణులు, కందర్ డయాబెటిస్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డా. దిలీప్ కుమార్ కందర్ మాట్లాడుతూ మహిళలు ఆ రోగ్యనియమాలు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మహిళలు సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలో రాణించాలన్నారు. మహిళలను గౌరవించాలానే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వ హించామన్నారు. ఈ సందర్భంగా వివిద రంగాల్లో సమాజ సేవలందించిన వారిని ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమక్రమంలో మహా భారత పౌండషన్ ప్రతినిధి చైతన్య దాస్, అల్ ఇండియా వరల్డ్ ఆల్ టెంప్స్ అధ్యబక్షులు ఆర.కె. జైన్, బిజేపి కంటెస్టడ్ కార్పోరేటర్ లక్ష్మీ వెంకటేష్ గౌడ్, బిజేపి రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్, బిజెపి నాయకులు రాము వర్మ, డాక్టర్లు అపర్ణ, కేషవి, వాసవి, అనుష, గ్రీస్మా సుష్మ, తో పాట వివిద ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పి హెచ్ డి డాక్టరేట్ పట్టా పొందిన తోకల విజయ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చ్ ...... జనగామ జిల్లా, రఘునాథపల్లి మండలం, కుర్చపల్లి గ్రామానికి చెందిన తోకల వెంకటయ్య సరోజనల కుమారుడైన తోకల విజయ కుమార్ కి ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ లభించింది. "పబ్లిక్ మరియు ప్రైవేట్ రంగ బ్యాంకులలో డిజిటల్ బ్యాంకింగ్ వినియోగంపై రిస్క్ మరియు రివార్డ్-కష్టమర్ల ప్రభావం" అను అంశంపైన డాక్టర్ కొర్రెముల శ్రీనివాస్ కామర్స్ విభాగం ఉస్మానియా విశ్వవిద్యాలయం పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందటం జరిగింది. విజయ కుమార్ తెలంగాణ విశ్వావిద్యాలయంలో ఎం.కామ్ పూర్తి చేసి నెట్, జె ఆర్ ఎఫ్, సెట్ అర్హత సాధించాడు అలాగే అంబేద్కర్ విశ్వవిద్యాలయం నుండి ఎంబీఏ పట్టా పొంది సెట్ అర్హత సాధించాడు. ఇప్పుడు ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి అత్యున్నత డిగ్రీ అయినా డాక్టరేట్ ని పొందాడు. అదే విశ్వావిద్యాలయంలో ఆధ్యాపకునిగా పని చేస్తున్నారు. డాక్టరేట్ పొందిన విజయ కుమార్ని కుటుంబ సభ్యులు మరియు గ్రామస్థులు అభినందించారు.



## ఎస్సీ వర్గీకరణ శాస్త్రీయంగా చేయాలి


**మాదిగల కు కమిషన్ నివేదిక ప్రకారం 11% కేటాయించాలి..**

**- మంత్రి వర్గ విస్తరణ లో మాదిగలకు 2 పదవులు కేటాయించాలి**

**- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 04

తెలంగాణ రాష్టంలో మాదిగల జనాభా దామాషా ప్రకారం మాదిగలకు రావాల్సిన 11శాతం అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఈ నెల నేటి నుండి 10వరకు మండల, నియోజకవర్గం, జిల్లా కేంద్రాల్లో డప్పు బృందాలతో వివిధ రూపాలతో ప్రదర్శనలు చేయాలి అని పిలుపునిస్తూ, మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులను కేటాయించాలి అని మందకృష్ణ మాదిగ డిమాండ్ చేయడం జరిగింది.ఎస్సీ వర్గీకరణను అశాస్త్రీయంగా చేసి మాదిగలను మోసం చేయాలని చూస్తున్న కొంత మంది వర్గీకరణ వ్యతిరేక శక్తులకు గుణపాఠం చెప్పడానికి మండల, గ్రామాల నుంచి మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని మందకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి బొడ్డు గణేష్ మాదిగ, బోయ శ్రీకాంత్, బోయ అరవింద్, బోయ నవీన్, బోయ శివ, బోయ ఆకాష్, బోయ ప్రకాష్ పాల్గొన్నారు.






**డిండిలో ధనకుంటను ధనం కోసమే తస్కరించిన దళారులు**

**ప్రభుత్వపరమైన భూమిని లెక్క పత్రం**

**లేకుండా స్వాధీనం చేసుకున్న దళారులు**

**కలబోలి మాటలతో స్వాధీనం
చేసుకున్న భూమిలో పర్యవేక్షణ చేస్తున్న మండల అధికారులు**


**ధనకుంటలో వందల సంవత్సరాల ఆనవాళ్లు చెరిపిన దళారులు**

**రైతులకు నీరు అందించే తూములను**

**ధనకుంటను చిన్నాభిన్నం చేసిన దళారులు**

**ధనకుంటను కాపాడే దైవ స్వరూప ప్రభుత్వ అధికారి ఎక్కడ**

**లంచగొండి దళారులపై శివతాండవం చేస్తే ఆ ప్రభుత్వ అధికారి ఎక్కడ?**





డిండి (గుండ్లపల్లి) మార్చి 04 వార్త మిర్రర్: దేవరకొండ నియోజకవర్గం డిండి (గుండ్లపల్లి) మండల కేంద్రంలోని రెవెన్యూ గ్రామ శివారులో గల సర్వే నంబర్ 14 లో 25.19 ఎకరముల శిఖం (కుంట) లో ఉండే ధనకొండ భూమిని కొందరు దళారులు అధికారుల అండ దండలతో ఆ భూమిని స్వాధీనపరచుకున్నారన్న వార్తలు కొద్ది రోజులుగా వెలుబడుతున్నప్పటికీ ఈ వార్తల పట్ల మండల డివిజన్ జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నట్లుంది ఉన్నత అధికారుల పనితీరు.. డిండి(గుండ్లపల్లి) మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 14 లో గల 25.19 ఎకరాల భూమి ధనకుంట పేరుతో మండల కేంద్రంలో కొన్ని సంవత్సరాలుగా గ్రామంలోని శిఖం (కుంట)లో ఆ భూమి ఉన్నప్పటికీ కొందరు దళారులు మండల కేంద్రంలోని రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై కార్యాలయంలో వాటికి సంబంధించిన రికార్డులను మాయం చేయడంలో ఎవరి పాత్ర ఎంత ఉందో ఉన్నత స్థాయి అధికారులు తేల్చాల్సిన లెక్కలు చాలా ఉన్నప్పటికీ ఉన్నతాధికారులు డివిజన్ స్థాయి అధికారులు మొద్దు నిద్ర వీడడం లేదు. అసలు ధన కుంటలో చుట్టూ కొండల నడుమ సుమారు 3000 ఎకరాల పరివాహక ప్రాంతం నుండి సుమారు చిన్న పెద్ద 11 కుంటల ద్వారా వరద నీరు ఈ కుంటలో నిలువ చేయబడి ఉండేదని ఆ నీటిని కుంట పరివాహక ప్రాంతంలోని సుమారు 150 ఎకరాల పంటలకు ప్రత్యక్షంగా పరోక్షంగా పంటలకు సాగునీరు అందించబడుతుందని స్థానిక రైతులు వాపోయారు. అంతేకాకుండా డిండి మండల కేంద్రం కాలక్రమేనా పెరిగిపోవడంతో భూములకు రెక్కలొచ్చినప్పటికీ ఎప్పుడో తాతల ముత్తాతల రికార్డులను కూడా మార్చడంలో సిద్ధహస్తులుగా మారుతున్న దళారులు వారికి దాసోహం అవుతున్న రెవిన్యూ అధికారులు. డిండి మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఇంత పెద్ద విస్తీర్ణంలో శిఖం కుంట భూమి మండల కేంద్రంలో ఎక్కడా లేదు ఇదే అదునుగా భావించిన దళారులు శిఖరం భూమిని మారుస్తూ కాలక్రమేన ఆ భూమిని అక్రమంగా మార్పులను చేర్పులను చేస్తూ తమపై గతంలో కొన్ని సంవత్సరాల క్రితంమే తమ పేరిట పట్టా ఉన్నట్లు నకిలీ పట్టాలను నకిలీ రిజిస్టర్ కాయితాలను తయారు చేయడంలో సిద్ధహస్తులు దలార్లే మరి....

ముఖ్యంగా ప్రభుత్వపరమైన భూమిని ప్రభుత్వ కోసం అవసరమైతే తప్ప వినియోగించాల్సిన భూమిని కొన్ని వందల సంవత్సరాల క్రితం ఉన్న ఆనవాలను రైతులకు పంటలకు నీరునందించే నీటి నిలువ ఉండే కుంటను వాటి యొక్క తూములను నామరూపాలు లేకుండా దళారులు చేస్తున్నప్పటికీ అధికారులు సంబంధిత ఇరిగేషన్ అధికారులు దళారులకు దాసోహం అవుతూ వారిపై ప్రభుత్వపరమైన కఠిన చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలం అయ్యారన్న మాటలో అతిశయోక్తి లేదు. ప్రభుత్వం కోసం పనిచేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులే దళారులు ఇచ్చే ధనానికి మండల కేంద్రంలోని ధనకుంటను తాకట్టు పెట్టి దళారులకు(దొంగ) కు చేతికి తాళం ఇచ్చినట్లుగా అధికారుల పనితీరు కనబడుతుంది.

డిండి లో ధనకుంటను ధన లాభకోసమే అధికారులు దళారులకు కట్టబెట్టి అధికారులు మాత్రమే పర్యవేక్షణ చేస్తున్నారా లేక పనులను అడ్డుకుంటున్నామని వ్యయ ప్రయాసలు పడుతూ తమ విధులు నిర్వర్తిస్తున్నామని పై అధికారుల ముందట మంచి మార్కులు కొట్టెయ్యాలన్న సదుద్దేశమా....????

లేక దళారుల మోచేతి నీళ్లు తాగి మూతులు తూర్చుకుంటే ఎక్కడ బయటపడి పోతామో అన్న ప్రలోభలో పడి తూతూమంత్రంగా విధులు కొనసాగిస్తున్నారా ఆ మండలాధికారులకే తెలియాలి మరి...!!!

మండల కేంద్రంలోని ధనకుంటలో దళారుల కనుచూపు మేర ప్రభుత్వ భూమిని వదలకుండా వారి సొంత భూమిని అంటూ అందరినీ నమ్మబలుకుతూ రాబోయే తరానికి ఆ భూమిని కట్టబెట్టడానికి మండల అధికారుల అండదండలతో వారి ఆశీర్వాదాలు అహర్నిశలు ప్రభుత్వ భూమిని ఎలా కబ్జా చేయాలో డిక్షనరీ లు చదివి మరి ఎవరి వద్ద ఎటువంటి అపోహలకు అనుమానాలకు ప్రశ్నలకు తావు లేకుండా పక్కా ప్రణాళికతో రికార్డులను డాక్యుమెంట్లను సృష్టించడమే కాకుండా మాయం చేయడంలో కూడా పీహెచ్డీ పట్టాలు పొందిన దళారులు ప్రభుత్వ అధికారులను మభ్యపెట్టడంలో కొత్తపుంత కొత్తదనం జోడించి మరి వారికి మరింత ధనకుంట ను అత్యధిక ధనానికి అంతర్భాగంలో రహస్యంగా అధికారులతో కొనుగోలు చేసిన దళారులు....

**డిండి మండల కేంద్రంలోని**

**ఈ ధనకుంటను కాపాడే జిల్లా ఉన్నతాధికారి లేరా...?????**

**లేక ఉన్నత స్థాయి అధికారులు ఇక్కడ లేరా....?????**

లేక రాష్ట్రస్థాయి లో ఒక కొత్త అధికారి పరమశివుడి అవతారం ఎత్తి ఈ అధికారులపై దళారులపై శివతాండవం చేసి ప్రభుత్వపరమైన భూమి రైతులకు సాగుబడి కోసం నీరు అందించే శిఖం (కుంట)ను కాపాడాల్సిన పరమశివుడు ఎప్పుడు డిండి (గుండ్లపల్లి) లో ప్రత్యక్షమైతాడు వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి....!!!!



## ఇంటర్మీడియట్ పరీక్షలు అయిపోయేంతవరకు విద్యార్థులకు ప్రత్యేక బస్సు సౌకర్యాలు కల్పించాలి

### ::: ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 04 : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ 05 నుండి జరుగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా కేంద్రాలకు సమయానుగుణంగా బస్సులు గ్రామాల నుండి పట్టణాల వరకు నడపాలన్నారు. కనీసం కొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం ఉన్న రానట్టి పరిస్థితి ఉన్నది.పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఇబ్బందులు పడకుండా పరీక్షలు అయిపోయేంతవరకు అన్ని గ్రామాలకు పరీక్షల సమయానుకూలంగా మరిన్ని బస్సులు నడపాలని అదేవిధంగా రోడ్లపై ఎక్స్ప్రెస్ ఆర్డినరీ బస్సులు కూడా ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు వరుణ్ నాయకులు నందు, అఖిల, గ్రీష్మ, తదితరులు పాల్గొన్నారు



## బిఎస్ఎఫ్ 5వ రాష్ట్ర మహాసభ విజయవంతం చేయండి: డాక్టర్ పిడమర్తి రవి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 5... బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఐదవ రాష్ట్ర మహాసభలో విజయవంతం చేయాలని బిఎస్ఎఫ్ వ్యవస్థాపకులు,ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి పిలుపునిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణంలో బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ ఆధ్వర్యంలో బిఎస్ఎఫ్ ఐదవ రాష్ట్ర మహాసభ కరపత్రం విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిడమర్తి రవి హాజరై మాట్లాడుతూ మార్చి 15న భారతదేశ బహుజన సిద్ధాంతకర్త బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్య కాన్షిరం జయంతిని పురస్కరించుకుని నిర్వహించ తలపెట్టిన బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఐదవ రాష్ట్ర మహాసభ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్, న్యూ సెమినార్ హాల్లో నిర్వహిస్తామని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ విద్యార్థిలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ మీసాల మల్లేశం, మాదిగ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామగల్ల సుందర్, ముస్లిం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ రహీం, బీఎస్ఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మొగిలిగిద్ద ప్రసాద్, టీబీఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదుగుల శివ, బీఎస్ఎఫ్ ఓయూ ఇన్చార్జ్ కల్వకుర్తి శ్రీశైలం, బిఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఆరెకంటి శ్రీకాంత్, గోవిక్, సాయిలు, ఉదయ్, రమేష్, సైదులు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ది బెస్ట్..

### ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాశిస్సులు ..

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ..



వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి04 : నేటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే మునుగోడు నియోజకవర్గ విద్యార్థిని, విద్యార్థులకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని, మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను అని, మీ మంచి భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు. మంచి ఉత్తీర్ణత సాధించి తల్లి తండ్రులకు, మీ అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలన్నారు.

# అనాధలకు అండగా నిలిచిన బిఎల్ఆర్ ఫౌండేషన్

మిర్యాలగూడ, మార్చి 4:- (వార్త మిర్రర్) : నాలుగు సంవత్సరాల క్రితం తల్లి చనిపోయింది. వారం క్రితం తండ్రి అకాల మరణం చెందారు. వారి ముగ్గురు పిల్లలు అనాధలుగా మారారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తనయుడు వారికి అండగా నిలిచాడు. తమ బిఎల్ఆర్ ఫౌండేషన్ ద్వారా వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సంఘటన మిర్యాలగూడ మండలంలోని పాములపాడు గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామానికి చెందిన దాసరి నాగయ్య ఇటీవల ఆకస్మికంగా మృతి చెందాడు. నాలుగు సంవత్సరాల క్రితమే ఆయన భార్య మృతి చెందింది. దీంతో వారి పిల్లలు త్రివేణి, చందన, విగ్నేష్ లు తల్లి తండ్రిని కోల్పోయి అనాధలుగా మారారు. గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిఎల్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బత్తుల సాయి ప్రసన్నకుమార్ రెడ్డి వారి ఇంటికి చేరుకుని రూ.52 వేల సహాయం చేశారు. వారి చదువులకు ప్రభుత్వ గురుకుల పాఠశాలలో సీటు ఇచ్చేందుకు కృషి చేస్తానన్నారు. వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చి భరోసా కల్పించారు. కార్యక్రమంలో పాములపాడు కాంగ్రెస్ గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.





# మూడు క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యం పట్టివేత

మిర్యాలగూడ, మార్చి 4:- (వార్తమిర్రర్) : మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం శివారు కేశవ్ నగర్ కాలనీలో రేషన్ కార్డుదారుల వద్ద సేకరించి ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన మూడు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని మంగళవారం స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్ఐ పి.లోకేష్ తెలిపారు. గ్రామానికి చెందిన ధీరావత్ సోనీ రేషన్ కార్డుదారుల నుండి తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసి ఎక్కువ ధరకు వ్యాపారులకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటుంది. ఈ క్రమంలోనే ఇటీవల సేకరించిన బియ్యాన్ని ఆరు బస్తాలలో నిలువ చేసి ఉండగా సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. సోనీపై గతంలో కూడా కేసులు ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎంఎల్సి మల్క కొమురయ్య విజయంపై హర్షించిన బిసి సంఘాలు



వార్త మిర్రర్ మోత్కూర్ మార్చ్ 4 : మోత్కూర్ మండల కేంద్రంలో కరీంనగర్, నిజామాబాద్ , ఆదిలాబాద్ , మెదక్ ఉమ్మడి జిల్లాల నుంచి ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ గా బడుగు, బలహీన వర్గాలకు చెందిన మల్క కొమురయ్య విజయం సాధించిన పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు కొమురయ్య విజయాన్ని ఆకాంక్షింస్తూ స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో స్వీట్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్వాత్రంత్రం వచ్చి 77 సం...దాటినా అగ్రకులాల చెందిన నాయకులు బీసీ లను ఎదగనీవ్వకుండా కుట్ర చేస్తున్నారని ఆరోపించారు..బీసీలు ఐక్యంగా ఉండి కొమురయ్య ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్తే రాబోయే రోజుల్లో బీసీలే రాజ్యాధికారం సాధించవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్య గిరి , స్థానిక నాయకులు దామరోజు సత్యనారాయణ, మర్రి ఆనందం, కట్ట రామలింగం , వల్లాల నర్సయ్య, అల్లే యాదయ్య,సజ్జనం పాండు ఇటికాల కుమార్, సజ్జనం నాగభూషణం, బోడరవి తదితరులు పాల్గొన్నారు.